RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, ఏప్రిల్ 16, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 13 | పేజీలు: 8 | వెల : రూ.1



బీహార్‌లో కొత్త శకం..
తొలి బీజేపీ సీఎంగా
సామ్రాట్ చౌదరి ప్రమాణం

## నియోజకవర్గాల పునర్విభజన.. దక్షిణాదికి అన్యాయం జరిగితే తీవ్ర పోరాటం తప్పదు: కేటీఆర్

రేపు పార్లమెంట్ లో డీలిమిటేషన్ బిల్లు

దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని సర్వత్ర ఆందోళన

దక్షిణాదికి అన్యాయం జరిగితే దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమానికి దారి తీస్తుందన్న కేటీఆర్

దక్షిణాది ప్రజల విషయంలో బుద్ధిగా వ్యవహరించాలని కేంద్రానికి హితవు



హైదరాబాద్: దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజనను అమలును వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్ బిల్లులను రేపటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్

(మిగతా 2వ పేజీలో)



# ఉపకులాల లెక్కలు బహిర్గతం.. రాష్ట్ర సామాజిక చిత్రం స్పష్టం

### మాదిగలే అతిపెద్ద వర్గం.. గణాంకాల్లో అగ్రస్థానం

బీసీల ఆధిపత్యం స్పష్టమైందన్న సర్వే నివేదిక

వందల ఉపకులాల మధ్య తీవ్ర అసమానతలు వెలుగులోకి

చిన్న వర్గాలు వెనుకబడే ప్రమాదం ఉందన్న నిపుణుల హెచ్చరిక

3.54 కోట్ల జనాభాలో బీసీల వాటా సగానికి పైగా

ఆరు కులాల చేతుల్లోనే సగం భూమి కేంద్రీకరణ

హైదరాబాద్: తెలంగాణలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి--రాజకీయ కుల సర్వే రాష్ట్ర సామాజిక నిర్మాణాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది. ఉపకులాల వారీగా జనాభా లెక్కలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో, ఏ వర్గం ఎంత బలంగా ఉందో గణాంకాల రూపంలో బయటపడింది. ముఖ్యంగా ఎస్సీ వర్గానికి చెందిన మాదిగలు రాష్ట్రంలో అతిపెద్ద ఉపకులంగా నిలవడం గమనార్హం. మొత్తం జనాభాలో

(మిగతా 2వ పేజీలో)

# ఈ విషయంలో మనమంతా ఏకమవుదాం

::: చంద్రబాబు సహా దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు రేవంత్‌రెడ్డి లేఖ

లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సీఎంలకు లేఖలు రాసిన రేవంత్

జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన


ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ సీఎంలకు రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. జనాభా ప్రాతిపదికన ఈ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఐక్య పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తమిళ నాడు సీఎం ఎంకే స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లకు ఆయన లేఖలు రాశారు. ఈ అంశంపై దక్షిణాది రాష్ట్రాలన్నీ కలి సికట్టుగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. లోక్‌సభ సీట్ల సర్దుబాటును దక్షిణాది రాష్ట్రాల రాజకీయ హక్కులపై జరుగుతున్న దాడిగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "దక్షిణాదిపై జరుగుతున్న ఈ దాడిని ఎదుర్కోవడానికి మనమంతా ఏకం కావాలి. ఢిల్లీలో మన గొంతుకను కాపాడుకోవాలి" అని తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు బహుమతికి బదులుగా శిక్షపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిథ్యం తగ్గి, రాజకీయంగా ప్రాబల్యం కోల్పోయే

(మిగతా 2వ పేజీలో)

## బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం: వికారాబాద్‌లో కవిత



పరిగి ప్రాంత రైతుల నుంచి సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా


అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని వ్యాఖ్య



## డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టం చేసింది : ఏలేటి

దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే మేం 50% సీట్ల పెంపును అమలు చేస్తున్నామని వెల్లడి

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక



తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

రానున్న 3 రోజుల్లో 1 నుంచి 2 డిగ్రీలు పెరిగే అవకాశం

వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ



## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. 5గురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన

ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి.. 20 మందికి తీవ్ర గాయాలు

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం

కదిరి : శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్: సీఎం చంద్రబాబు


::: ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన

జూన్ చివరి నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం


నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు

రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు



అమరావతి : రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం

(మిగతా 2వ పేజీలో)



## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్.. కమిటీలలో సామాన్యులకు పెద్దపీట

పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన టీడీపీ

కమిటీల కూర్పులో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట

పొలిట్‌బ్యూరోలో సామాన్య కార్యకర్తలకు చోటు కల్పించిన అధిష్ఠానం

మహిళలకు, యువతకు ప్రాధాన్యతనిస్తూ నూతన కమిటీల ఏర్పాటు

అమరావతి : తెలుగుదేశం పార్టీలో నూతన నాయకత్వానికి, కొత్త సమీకరణాలకు అధిష్ఠానం శ్రీకారం చుట్టింది. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఈ పునర్వ్యవస్థీకరణలో అత్యంత ముఖ్యమైన నిర్ణయంగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను నియమించారు. ఈ మేరకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీనియర్ల అనుభవానికి, యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం ఇస్తూ, సామాజిక కోణంలో కమిటీలను కూర్పు చేసినట్లు ఆయన తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ కసరత్తు చేశారని పల్లా పేర్కొన్నారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీకి విధేయులుగా ఉంటూ, కష్టపడి పనిచేసిన వారికి ఈ నియామకాల్లో పెద్దపీట వేశామని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా, క్షేత్రస్థాయి కార్యకర్తలకు సైతం అత్యున్నత పదవులు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, ఏప్రిల్ 16, 2026

# ఉపకులాల లెక్కలు బహిర్గతం.. రాష్ట్ర సామాజిక చిత్రం స్పష్టం




10 శాతానికి పైగా వాటాతో ఈ వర్గం అగ్రస్థానంలో నిలిచింది. ఈ సర్వేలో బీసీ వర్గాల ప్రాబల్యం కూడా స్పష్టంగా కనిపించింది. షేక్ ముస్లింలు, ముదిరాజ్, లంబాడీ, యాదవ వంటి వర్గాలు పెద్ద సంఖ్యలో జనాభాను కలిగి ఉండటం ద్వారా సామాజికంగా, రాజకీయంగా ప్రభావవంతమైన స్థానంలో ఉన్నట్టు తేలింది. అదే సమయంలో గౌడ, రెడ్డి, మున్నూరు కాపు, పద్మశాలి వంటి వర్గాలు కూడా గణనీయమైన జనాభాతో కీలక పాత్ర పోషిస్తున్నట్టు గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే ఈ సర్వేలో వెలుగులోకి వచ్చిన మరో ముఖ్య అంశం ఉపకులాల మధ్య ఉన్న తీవ్ర అసమానతలు. కొన్ని వర్గాలు లక్షల్లో జనాభా కలిగి ఉండగా, మరికొన్ని వర్గాలు వందల సంఖ్యలో మాత్రమే ఉండటం ఆందోళన కలిగించే విషయం. సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో ఈ చిన్న వర్గాలు వెనుకబడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సీబీఐ సూచికల్లో కూడా భారీ తేడాలు కనిపించడం ఈ అసమానతలను మరింత స్పష్టంగా చూపుతోంది. రాష్ట్ర మొత్తం జనాభా 3.54 కోట్లుగా నమోదైంది. ఇందులో బీసీలు అతిపెద్ద వర్గంగా నిలిచి సగానికి పైగా వాటాను కలిగి ఉన్నారు. ముస్లిం మైనార్టీల్లోని బీసీలను కలుపుకుంటే ఈ శాతం మరింత పెరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలు కూడా గణనీయమైన వాటాను కలిగి ఉండగా, ఓసీ వర్గాల శాతం తక్కువగానే నమోదైంది. ఈ గణాంకాలు రాష్ట్ర సామాజిక సమీకరణాలను కొత్త కోణంలో చూపిస్తున్నాయి. భూమి పంపిణీ విషయంలో కూడా అసమానతలు స్పష్టంగా బయటపడ్డాయి. రాష్ట్రంలోని కేవలం ఆరు కులాల చేతుల్లోనే సగానికి పైగా భూమి కేంద్రీకృతమై ఉండటం గమనార్హం. ముఖ్యంగా రెడ్డి వర్గం అధిక శాతం భూమిని కలిగి ఉండగా, యాదవ, లంబాడీ, ముదిరాజ్, మాదిగ, మున్నూరు కాపు వర్గాలు కూడా గణనీయమైన వాటాను కలిగి ఉన్నాయి. మిగతా అనేక కులాలు తక్కువ భూమితోనే పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో సమాన అభివృద్ధి కోసం లక్ష్యిత సంక్షేమ చర్యలు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. చిన్న ఉపకులాలకు ప్రత్యేక పథకాలు, వనరుల సమాన పంపిణీ, విద్య--ఉపాధి అవకాశాల విస్తరణ వంటి చర్యలు చేపడితేనే సామాజిక సమతుల్యత సాధ్యమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్ విధానాల రూపకల్పనలో ఈ సర్వే కీలక పాత్ర పోషించే అవకాశముంది.

# హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

**తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**రానున్న మూడు రోజుల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం**

**వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ**



ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈరోజు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ఇరాన్‌తో యుద్ధంలో రూ.2 వేల కోట్లకు పైగా విలువైన నిఘా డ్రోన్‌ను నష్టపోయిన అమెరికా

### ఈ నెల 9న హర్మూజ్ జలసంధి వద్ద ఘటన


### నిఘా డ్రోన్‌ను నష్టపోయినట్లు ధృవీకరించిన అమెరికా

### సాంకేతిక లోపం కారణంగానే కూలిపోయినట్లు వెల్లడి



ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అమెరికా రూ.2,222 కోట్ల (238 మిలియన్ డాలర్లు) విలువైన నిఘా డ్రోన్‌ను నష్టపోయింది. ఈ నెల 9వ తేదీన హర్మూజ్ జలసంధి వద్ద ఈ ఘటన జరగగా, దీనిని అమెరికా నేవీ కూడా ధృవీకరించింది. అయితే ఈ నిఘా డ్రోన్ సాంకేతిక లోపం కారణంగానే కూలిపోయినట్లు వెల్లడించింది. ఎంక్యూ-4సీ ట్రైటాన్ పేరున్న దీనిపై ఎటువంటి దాడి జరగలేదని తెలిపింది. అంతర్జాతీయ గగనతలంలో హర్మూజ్ వద్ద ట్రైటాన్ గస్తీలో ఉండగా, అకస్మాత్తుగా ఎమర్జెన్సీ కోడ్‌ను రిలీజ్ చేసినట్లు అమెరికా తెలిపింది. ఆ తర్వాత 50 వేల అడుగుల ఎత్తు నుంచి 10 వేల అడుగుల ఎత్తుకు దిగి వచ్చింది. ఆ తర్వాత అదృశ్యమైంది. అయితే ఈ ప్రమాదం ఏ ప్రాంతంలో జరిగిందో అమెరికా వెల్లడించలేదు. మిలియన్ డాలర్లకు పైగా నష్టం, ఎయిర్ క్రాఫ్ట్ పూర్తిగా ధ్వంసమైన నేపథ్యంలో, అమెరికా నేవీ సేఫ్టీ కమాండ్ దీనిని క్లాస్-ఏ ప్రమాదంగా వర్గీకరించింది.

## బీహార్‌లో కొత్త శకం.. తొలి బీజేపీ సీఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణం



పాట్నా: బీహార్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. బీహార్ 24వ ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. సామ్రాట్ చౌదరితో పాటు జేడీయూ సీనియర్ నేతలు విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దీంతో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యక్ష నాయకత్వానికి మార్గం సుగమమైంది. ప్రమాణ స్వీకారానికి ముందు సామ్రాట్ చౌదరి రాజ్‌వంశీ నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1990లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన సామ్రాట్ చౌదరి, 1999లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018 నుంచి బీజేపీలో కీలక నేతగా ఎదుగుతూ వచ్చారు. నితీశ్ కుమార్ బీజేపీతో తెగదెంపులు చేసుకుని మహాఘటబంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న సామ్రాట్ చౌదరి ఒక శపథం చేశారు. నితీశ్‌ను సీఎం పదవి నుంచి దించేంత వరకు తన తలపాగా (మురైఠా) తీయనని ప్రతిజ్ఞ చేశారు. ఈ పంతం ఆయన రాజకీయ జీవితంలో ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇప్పుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి తన శపథాన్ని నెరవేర్చుకున్నారు.

## డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టం చేసింది: ఏలేటి

**దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే**
**మేం 50 శాతం సీట్ల పెంపును అమలు చేస్తున్నామని వెల్లడి**

**1972లో కాంగ్రెస్ డీలిమిటేషన్ వల్ల ఏపీకి 1 లోక్ సభ సీటు తగ్గిందని విమర్శ**

**డీలిమిటేషన్ తర్వాత మహిళలకు 270కి పైగా సీట్లు వస్తాయన్న మహేశ్వర్ రెడ్డి**



హైదరాబాద్: డీలిమిటేషన్ బిల్లుతో తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విమర్శలపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వాలే చట్టాలు తెచ్చాయని అన్నారు. 1972లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల నాడు ఆంధ్రప్రదేశ్‌లో ఒక లోక్ సభ సీటు తగ్గిందని గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు వస్తాయని, డీలిమిటేషన్ తర్వాత అయితే 270కి పైగా సీట్లు వస్తాయని తెలిపారు.

## ముఖ్యమంత్రిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు అహంకారపూరితం: మల్లు రవి

**రేవంత్ పై కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన మల్లు రవి**

**సీఎంను నోరు మూసుకుని కూర్చో అనడం కిషన్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని విమర్శ**

**నియోజకవర్గాల పునర్విభజనపై పార్లమెంట్‌లో గట్టిగా గళం వినిపిస్తామని వ్యాఖ్య**

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి 'నోరు మూసుకుని కూర్చో' అనడం కిషన్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ముఖ్యమంత్రి పట్ల కేంద్ర మంత్రికి కనీస గౌరవం లేదా? అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లతో పాటు బీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న రేవంత్ రెడ్డి సూచనలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఇష్టానుసారంగా నియోజకవర్గాల పునర్విభజన చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని, పార్లమెంట్‌లో దీనిపై తమ గళం గట్టిగా వినిపిస్తామని స్పష్టం చేశారు. కేంద్రం తన మొండి వైఖరిని కొనసాగిస్తే తెలంగాణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని మల్లు రవి హెచ్చరించారు. దేశం కోసం ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని, దేశం పట్ల తమ పార్టీకి ఉన్న నిబద్ధతను ఎవరూ శంకించలేరన్నారు.



## రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది: జీవన్ రెడ్డి

హైదరాబాద్: రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని అన్నారు. కేసీఆర్ తన వయసును గౌరవించి 'అన్న' అని పిలుస్తారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజలంటే గౌరవం ఉందని, ఆయన రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై స్పందిస్తూ, ఆఖరి వరకు ప్రజల కోసమే పోరాడతానని స్పష్టం చేశారు. సాధారణంగా పార్టీ సూచనలను బట్టి ప్రభుత్వం నడుస్తుందని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం సూచన మేరకు పార్టీ నడుస్తుందని విమర్శించారు.

## నియోజకవర్గాల పునర్విభజన.. దక్షిణాదికి అన్యాయం జరిగితే తీవ్ర పోరాటం తప్పదు: కేటీఆర్

ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లులు ఆమోదం పొందితే 2029 సాధారణ ఎన్నికల నాటికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాలు సమూలంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించేలా ఈ ప్రక్రియ జరిగితే, అది దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి దారి తీస్తుందని ఆయన స్పష్టం చేశారు. జనాభా నియంత్రణ పాటించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దక్షిణ రాష్ట్రాలకు ఈ పునర్విభజన శాపంగా మారకూడదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. అభివృద్ధిని ప్రోత్సహించాల్సింది పోయి, ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని మండిపడ్డారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి సీట్లు తగ్గితే, అది కేవలం రాజకీయ ప్రక్రియగా మిగిలిపోదని... మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక తీవ్రమైన ప్రజా పోరాటానికి నాంది పలుకుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ గత మూడేళ్లుగా తీసుకున్న స్టాండ్‌కే కట్టుబడి ఉందని, ఇందులో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నామని పేర్కొంటూ... పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని అణచివేయాలని చూస్తే నిశ్శబ్దంగా ఉండబోమని హెచ్చరించారు. ఢిల్లీ పాలకులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని, దక్షిణాది ప్రజల హక్కుల విషయంలో బుద్ధిగా వ్యవహరించాలని ఆయన తన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ఈ విషయంలో మనమంతా ఏకమవుదాం

ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ ప్రమాదాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అందరికంటే ముందుగానే గుర్తించారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. గత సంవత్సరం మార్చిలోనే చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల నేతలతో సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ స్ఫూర్తితో అందరూ కలిసి ముందుకు సాగాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన సిద్ధాంతాలను గుర్తుచేస్తూ "చైతన్యవంతులను చేయండి, ఆందోళన చేయండి, సంఘటితం కండి" అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. "దక్షిణ భారతదేశానికి అత్యంత కీలకమైన ఈ విషయంలో మనమంతా ఏకం కావాలని ఈ లేఖ రాస్తున్నాను. రాజకీయ హక్కులపై జరుగుతున్న ఈ దాడిని మనం ఎదిరించి, ఢిల్లీలో మన గొంతుకను కాపాడుకోవాలి" అంటూ లేఖలో పేర్కొన్నారు. ఈ తీవ్రమైన సమస్యపై అందరూ కలిసి ముందుకు సాగాలని, ఐక్యంగా కవాతు చేద్దామని రేవంత్ తన లేఖను ముగించారు.

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్: సీఎం చంద్రబాబు

చేయాలన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్.. కమిటీలలో సామాన్యులకు పెద్దపీట

కట్టబెడుతూ చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జి గుత్తికొండ ధనుంజయ్‌కు నేరుగా పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. ఈ కమిటీల కూర్పులో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. 185 మంది సభ్యులున్న రాష్ట్ర కమిటీలో 122 మంది బడుగు, బలహీన వర్గాల వారేనని పల్లా తెలిపారు. ఇందులో బీసీలకు 77 (40%), ఎస్సీలకు 25 (25%), ఎస్టీలకు 7 (3.8%), మైనార్టీలకు 13 (7%) చొప్పున స్థానాలు కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్ర కమిటీలో 50 మంది మహిళలకు అవకాశం ఇవ్వగా... పొలిట్‌బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ వారికి సముచిత స్థానం కల్పించారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం మహిళా రిజర్వేషన్లు వంటి భవిష్యత్ పరిణామాలను అంచనా వేస్తూ ఈ కమిటీలను రూపొందించారని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నియామకాల ద్వారా నామినేటెడ్ పదవులు ఆశించి భంగపడిన వారికి న్యాయం చేశామని, పార్టీ బలోపేతానికి ఈ మార్పులు దోహదపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం: వికారాబాద్‌లో కల్వకుంట్ల కవిత

**పరిగి ప్రాంత రైతుల నుంచి**
**సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా**

**అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని వ్యాఖ్య**

పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యక్ష పోరాటానికి దిగారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాతల కాలం నాటి సారవంతమైన భూములను నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని కవిత ఈ సందర్భంగా మండిపడ్డారు. రైతుల సమ్మతి లేకుండా ఏ ఒక్క ఎకరా భూమిని తీసుకోవడానికి వీల్లేదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ ముసుగులో భూసేకరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కవిత పిలుపుతో ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వికారాబాద్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కవిత రాకతో ఈ భూపోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక





# జక్క ఆధ్వర్యంలో ఫిర్జాదిగూడలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

### ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 15 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్, వెల్లంకి శశిధర్ రెడ్డి, దొంతిరి మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఒంటెరు మాధవ రెడ్డి, సోమిరెడ్డి తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు.

హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం,రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా కేటీఆర్..



**కోతల రాయుడు కేటీఆర్!**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తుంగతుర్తి రవి**

**కేటీఆర్ గురువింజనీతులు మానుకోవాలి..**

**ప్రజా సమస్యలు పట్టించుకోని మీకు.. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు.**

**కేటీఆర్ పై తుంగతుర్తి రవి ఫైర్**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 15 : పీర్జాదిగూడలో జరిగిన బిఆర్ఎస్ సభలో కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, కాంగ్రెస్ సర్కార్ పై చేసిన విమర్శలను, అనుచిత వ్యాఖ్యలను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తీవ్రంగా ఖండించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని, అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయని, కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అంతులేని అవినీతి జరిగిందని, తన మచ్చ తాను చూసుకోకుండా గురువింద గింజ మాదిరిగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరమని, కెసిఆర్ గెలిస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించి అధికారం రాగానే గద్దెనెక్కిన కేసీఆర్ అడుగడుగునా తెలంగాణ ప్రజలను మోసం చేసి, ప్రజలను వారి సమస్యలను గాలికి వదిలేస్తే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా కేటీఆర్ కు బుద్ధి రావడం లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా చేసిన కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంతో మంది నిరుపేదల సొంతింటి కలను సహకారం చేశారని, అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, గడచిన 30 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డుల పునరుద్ధరణ మరియు నిరుపేదలకు సన్న బియ్యం వంటి, పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని, ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా బి ఆర్ ఎస్ నేతల అక్రమ సామ్రాజ్యాలను నేలమట్టం చేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కాపాడుతుందని, కబ్జా కోరల కబంధహస్తాలలో చిక్కుకున్న వందలాది చెరువులను హైడ్రా కాపాడిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకోవాలని, పీర్జాదిగూడలో ఎంతో ఆడంబరంగా ఎస్ఎన్ డి.పి పనులకు శంకుస్థాపన చేసిన కేటీఆర్ ఆ పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయారు, 8 ఏళ్లు గడుస్తున్న కేంద్రాన్ని ఒప్పించలేక ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు అర్ధాంతరంగా ఆపి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మీరు ఉప్పల్ నారపల్లి ఎలివేటర్ కారిడార్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు, పీర్జాదిగూడ -కాచవోని సింగారం వరకు ప్రారంభించి వదిలేస్తే ప్రజల అవస్థలను చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వం అతి కొద్ది సమయంలో ఆ రోడ్డు పనులను శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసింది, గడచిన 30 నెలల్లో పీర్జాదిగూడలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించడానికి మీరు సిద్ధమా? అని తుంగతుర్తి రవి సవాలు విసిరారు.



## దళిత రత్న అవార్డు ప్రదానం

జూబ్లీహిల్స్, 15 ఏప్రిల్ (వాయిస్ టుడే): రహేమత్ నగర్ డివిజన్ రాజీవ్ నగర్ నివాసి పదముత్యం చెన్నయ్య గారికి ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు లభించింది. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రవీంద్ర భారతీలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేయబడింది.

జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు దాసరి విశాల్ గారి నామినేషన్‌పై, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ల చేతుల మీదుగా చెన్నయ్య గారు ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ, తనను దళిత రత్న అవార్డుకు నామినేట్ చేసిన దాసరి విశాల్ గారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్, కో-చైర్మన్‌లు మరియు వైస్ చైర్మన్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం



నాచారం (వాయిస్ టుడే):ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ మల్కాజిగిరి గురుకుల కళాశాల -I కి చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని శ్రావ్య, మహిశ్రీ లు 1000 మార్కులకు గాను 990 సాధించగా, యశ్విత 980 మార్కులు సాధించింది. బై.పీ.సీ విభాగంలో 1000గాను మహియ 965 మార్కులు సాధించగా, సంజన 927 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఎంపీసీ లో 470 మార్కులకు గాను శరణ్య 461, షైక్ ఆసిఫా 458 లు సాధించారు. బైపీసీ విభాగంలో 440గాను సయ్యద్ షెస్తా 435, శ్వేత శ్రీ 433 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం 98 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్ మొదటి సంవత్సరం 92 శాతం చొప్పున ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డా.శైలజీ మాట్లాడుతూ విద్యార్థినుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాద్యం అయ్యాయని తెలిపారు.




## ఉత్తమ ఒలంపియాడ్ స్కూల్ వైష్ణవి స్కూల్

రామంతాపూర్ : రామంతాపూర్లోని వైష్ణవి ఒలంపియాడ్ స్కూలకి హైదరాబాద్లోని భారతీయ విద్యా భవన్లో జరిగిన 15వ అభాసోత్సవంలో ఈ అభ్యాస్ IIT అకాడమి నుండి ఒలంపియాడ్ స్కూల్ ఆఫ్ది ఇయర్ 2026 అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైష్ణవి విద్యా సంస్థల చైర్మెన్ మహమ్మద్ కబీర్ మాట్లాడుతూ తెలంగాణలోని 300లు పైగా అసోసియేట్ ఒలంపియాడ్ పాఠ శాలలో వైష్ణవి స్కూల్కి మొదటి ర్యాయ రావడం ఎంతో గర్వంగా ఉందని తెలపడంజరిగింది .అదే విధంగా మలేషియాలోని కౌలా లంపూర్ జరిగిన వరల్డ్ స్కూల్ సమ్మిట్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో బెస్ట్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డు రావడానికి పాత్ర పోషించిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి ఫలితంగా ఎంతో ఉందని చైర్మెన్ మహమ్మద్ కబీర్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బి ఈ అభ్యాస్ అకాడమి చైర్మెన్ భువనగిరి ఫణి ఫవన్ పాల్గొన్నారు .

## న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(వాయిస్ టుడే): చింతల్‌లోని న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాస్కర్ రావు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రావు అరవింద్ హర్ష వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ వసుమతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కాలేజ్ డైరెక్టర్లు మరియు అధ్యాపకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



## వేసవిలో పక్షుల ప్రాణాలను కాపాడండి

### - పిలుపునిచ్చిన పాఠశాల చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(వాయిస్ టుడే ): మీ బాల్కనీ, టెర్రస్ లేదా కిటికీ అంచులో గిన్నెలో నీళ్లు పెట్టండి... ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ దాహంతో ఉన్న పట్టణ పక్షులు నీరు అందక సొమ్మసిల్లి , మరణం బారిన పడతాయి.ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వేదికగా నిలిచింది.పాఠశాల చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి చిన్నారుల సమక్షం లో పక్షులకు నీరు పెట్టి చిన్నారులు కూడా ఇలాంటి మంచి అలవాట్లు నేర్చుకోవాలని హితబోధ చేశారు. మీరు పెట్టే ఒక గిన్నె నీళ్లు వాటికి ప్రాణం పోసే సురక్షిత స్థలం అవుతుందని విద్యార్థులకు విశదీకరించారు.నీడ ఉన్న చోట రోజూ శుభ్రమైన, తాజా నీళ్లు ఉంచడం వాటికి ఎంతో మేలు చేస్తుంది అని వారికి తెలియచేశారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన కూన శ్రీనివాస్ గౌడ్ ఘన సన్మానం

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ నివాసంలో వారి సన్నిహితులు పూలమాలలతో, శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేయించి శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నెమూరి రాములు గౌడ్ వెంకటేష్ గౌడ్ చిట్టిబాబు శ్రీనివాస్, మరియు బాలప్ప శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు రమేష్ గౌడ్, వెంకటేష్ ( జర్నలిస్ట్) పాల్గొన్నారు..



## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా అంగన్ వాడి టీచర్లకు నూతన "సెల్ ఫోన్లు" అందజేత

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(వాయిస్ టుడే): పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీపీవో అధికారిణి రేణుక ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా కుత్బుల్లాపూర్ లోని దాదాపు 190 మంది అంగన్ వాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కృష్ణప్రియ, భాగ్య, జ్యోతి, వరలక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
గురువారం 16 ఏప్రిల్ 2026

# దివ్యాంగ విద్యార్థులకు సరైన అవకాశాలు కల్పించాలి

## కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం...



సికింద్రాబాద్, ఏప్రిల్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో దివ్యాంగ విద్యార్థులకు సరైన అవకాశాలు కల్పించాలని, దివ్యాంగ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, డిజేబుల్ సెల్ లను పునరుద్ధరించాలని కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం డిమాండ్ చేశారు. మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో దివ్యాంగ విద్యార్థులు విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల పై దివ్యాంగ విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, మొరిగాడి నరసింహ గౌడ్ లు హాజరైజదివ్యాంగ విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల పైన చర్చిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో నే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో దివ్యాంగ విద్యార్థులకు సరైన అవకాశాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిజేబుల్ సెల్ శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని, విశ్వవిద్యాలయంలో అన్ని భవనాల దగ్గర ర్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులకు సరైనటువంటి సమాన అవకాశాలు కల్పించాలని, దివ్యాంగులకు సరైన అవకాశాలు లేకపోయినా కళాశాలకు రెగ్యులర్ గా రావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, దివ్యంగ విద్యార్థులకు సరైన అవకాశాలు కల్పించి ఆ తర్వాతనే దివ్యాంగ విద్యార్థుల రెగ్యులర్ గురించి ఆలోచించాలనీ సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి లాప్టాప్ లు, ట్యాబ్ లు, అవసరమైన పరికరాలను విశ్వవిద్యాలయమే అందజేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మొక్క ఉపేందర్, డాక్టర్ ఎన్ అశోక్ , పరిశోధక విద్యార్థి పల్స ఆంజనేయులు గౌడ్, మారవేణి చంద్రశేఖర్ యాదవ్, బుచ్చి రాములు వేణు గౌడ్, ధనమ్మ కర్ణాకర్ వెంకటేష్ జగన్, వెంకట్ తదితర దివ్యంగ విద్యార్థులు పాల్గొన్నారు.





## భక్తుల భద్రతే లక్ష్యం: ఎస్పీఎఫ్

### సిబ్బందికి సీపీఆర్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణ: ఇన్స్పెక్టర్ శేషగిరిరావు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట: టీజీ ఎస్పీఎఫ్ (TG SPF) డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు, యాదగిరిగుట్ట దేవస్థాన భద్రతా విభాగానికి చెందిన ఎస్పీఎఫ్ సిబ్బందికి కొండపై సీపీఆర్ (CPR) మరియు ఫైర్ ఫైటింగ్ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించే విధానం, సీపీఆర్ పద్ధతులు మరియు ప్రాథమిక చికిత్స (First Aid) పై సిబ్బందికి నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ నవీన్, ఇన్స్పెక్టర్ కే. శేషగిరిరావు, వైద్య బృందం, అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఎస్సై రవీ ఏ ఎస్ ఐలు.శ్రీనివాస్ రెడ్డి. కనకయ్య. రాజయ్య. నాగేశ్వరరావు. హోంగార్డ్ సిబ్బంది. సెక్యూరిటీ సిబ్బంది. అగ్ని మాపక శాఖ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

### అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చ

సికింద్రాబాద్, ఏప్రిల్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చించేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను సమృద్ధిగా కేటాయించేందుకు అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం. అలాగే నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## గొలుసు వ్యాపారం.. రూ.కోట్లలో మోసం



పటాన్‌చెరు అర్బన్: గొలుసుకట్టు వ్యాపారం పేరిట ఓ వ్యక్తి పలువురిని మోసం చేసిన ఘటన పటాన్‌చెరులో వెలుగుచూసింది. పలువురు బాధితులు బుధవారం స్థానికంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. 'గతంలో పటాన్‌చెరు నివాసం ఉన్న హేమాకాంత్ రెడ్డి విస్టైజ్ మార్కెటింగ్ కంపెనీ పేరిట గొలుసు వ్యాపారం ప్రారంభించాడు. సభ్యులుగా చేరిన వారితో పలు ఉత్పత్తులు కొనుగోలు చేయించేవాడు. ఆ సభ్యులే లక్ష్యంగా 2025లో శుభ క్షేత్ర పేరిట కొత్త ప్రాజెక్టు ప్రారంభించాడు. రూ.5 లక్షల పెట్టుబడి పెడితే, నెలకు రూ.25 వేల చొప్పున 42 నెలల పాటు ఇవ్వడంతోపాటు 102 గజాల స్థలం ఇస్తానని నమ్మించాడు. పటాన్‌చెరు సమీప ప్రాంతాలకు చెందిన 32 మంది బాధితుల నుంచి రూ.1.6 కోట్లు వసూలు చేశాడు. కొన్ని నెలల వరకు నగదు ఇచ్చి, అనంతరం మానేశాడు. ఇదేమని ప్రశ్నించగా, పటాన్‌చెరు నుంచి మకాం మార్చేశాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 130 మంది వరకు బాధితులు ఉన్నారు. హేమాకాంత్‌రెడ్డి వెంట బండి శివకుమార్ అనే వ్యక్తి ఉండేవాడు. గాయని మంగ్లీకి సంబంధం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలి' అని కోరారు.



## నాచారం, చిలకానగర్, బీరప్ప గడ్డ, రామాంతపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

### అంబేద్కర్ ఆశయాల సాధన కాంగ్రెస్ తోనే సాధ్యం..

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దేశంలో ఒక కాంగ్రెస్ పార్టీనే పని చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో దళితుల్లోని అన్ని కులాలకు సామాజిక న్యాయం జరిగిందన్నారు.దీంతోనే సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్ని రకాల అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా వర్గీకరణ చేశారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నాచారం అంబేద్కర్ విగ్రహ కమిటీఆధ్వర్యంలో,రామాంతపూర్ కేసీఆర్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, వెంకట్ రెడ్డి నగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.హోం మంత్రి అమిత్ షా నిండు పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారన్నారు.దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాచారం,బీరప్ప గడ్డ,బ్యాంకు కాలనీ,వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చట్టారి బాలరాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(వాయిస్ టుడే): జగదిరిగుట్ట అస్బెసాట్స్ కాలనీ బీజేపీ సీనియర్ నాయకులు చట్టారి బాలరాజు ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుకర్ యాదవ్ రమేష్ వాసలా వెంకటేష్ అనిల్ సాయి పటేల్ నవీన్ శ్రీకాంత్ అస్బెసాట్స్ కాలనీ వాసులు బీజేప నాయకులు పాల్గొన్నారు.



# స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## ముఖ్యమంత్రికి ఓయూ ఏబీవీపీ విద్యార్థుల విజ్ఞప్తి

సికింద్రాబాద్, ఏప్రిల్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కి ఓయూ ఏబీవీపీ విద్యార్థుల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల వద్ద ధర్నా నిర్వహి చారు. అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడారు. దారిద్ర్యరేఖ కు దిగువనున్న, పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన విద్యార్థులం, మెరిట్ ఆధారంగా ఉస్మానియా యూనివర్సిటీ లో సీటు సంపాదించామనీ, రాష్ట్రంలో దాదాపు నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వాలు పదివేల కోట్ల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక దాదాపు 22 లక్షల నుండి 25 లక్షల మంది విద్యార్థుల నాన్న అవస్థలు పడుతున్నామని, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక మా తల్లి తాళిబొట్టు ని తాకట్టు పెట్టి ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఫీజు, రియంబర్స్మెంట్ బకాయి డబ్బులు విడుదల చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, ప్రొఫెసర్ల భర్తీ చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వం కుప్పకూలే వరకు యుద్ధానికి శ్రీకారం చుడతామని ఉస్మానియా విద్యార్థి లోకం నుండి హెచ్చరిస్తున్నామన్నారు.

# మతం మారిన వారి సర్టిఫికెట్ రద్దు కోసం న్యాయ పోరాటం

## విశ్వహిందూ పరిషత్ నేత పగడాకుల బాలస్వామి

హైదరాబాద్, ఏప్రిల్ 15: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని విశ్వహిందూ పరిషత్ నేత పగుడాకుల బాలస్వామి అన్నారు. హిందూ ధర్మం లో వివక్షను ఎదుర్కొంటున్న వారికి మాత్రమే రిజర్వేషన్లు అమలు కావాలని, హిందూ ధర్మాన్ని వీడి క్రైస్తవ మతం ఆచరిస్తున్న వ్యక్తులకు రిజర్వేషన్ పొందే అర్హత లేదని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని డాక్టర్ అంబేద్కర్ స్పష్టం చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుతం చాలామంది దళితులు సర్టిఫికెట్ లో హిందూ మతాన్ని చూపిస్తూ.. నిత్యజీవితంలో క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలస్వామి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సామాజికంగా అసమానతలు ఎదుర్కొంటున్న వారికి మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ.. సర్టిఫికెట్ కోసమే హిందూ ధర్మం కావాలి.. విద్య, ఉద్యోగం,వ్యాపారం, రాజకీయం తోపాటు పలు ప్రభుత్వ ఫలాలు పొందడం కోసం ఎస్సీ సర్టిఫికెట్ కావాలి అనుకోవడం అత్యంత కుట్రపూరిత చర్య అని విమర్శించారు. మతం మారిన తర్వాత ఎస్సి సర్టిఫికేట్ ఉపయోగిస్తూ పొందుతున్న ఫలాలు అన్ని కూడా రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ చర్య వల్ల నిజమైన దళితులకు (లబ్ధిదారులకు) తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అన్ని మండలాల ఎమ్మార్వోలు స్పందించి, ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలస్వామి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సబ్సిడీ ఫలాలు కూడా హిందూ మతం వీడిన క్రైస్తవులు పొందుతున్నారని, ఇది పట్టపగలు చేసే దోపిడీ అని దుయ్యబట్టారు. విద్యా, ఉద్యోగం, రాజకీయాలలో కూడా నిజమైన ఎస్సీ లబ్ధిదారుల పొట్ట కొట్టి, వారి నోటికాడి ముద్దను లాక్కొని మతం మారిన క్రైస్తవులు ఎంజాయ్ చేయడం ద్రోహం అన్నారు. ఈ విషయంపై భారీ స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.



మన చుట్టుపక్కల ఇంతటి వారైనా సరే హిందూ సర్టిఫికెట్ పొంది, ప్రభుత్వపరంగా ఫలాలు అనుభవిస్తున్న వ్యక్తులు మతం మారినట్లు తెలిస్తే , వెంబడే ఆయా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ విధమైన న్యాయపోరాటంతోనే నిజమైన లబ్ధిదారులకు మేలు కలుగుతుందని పేర్కొన్నారు. కొంతమంది దళిత నాయకులుగా చెప్పుకుంటున్నటువంటి వ్యక్తులు మతం మారి, తిరిగి రాజ్యాంగాన్ని, అంబేద్కర్ గారిని ప్రశ్నించే స్థాయికి ఎదిగారని దుయ్యబట్టారు. అది ముమ్మాటికి ద్రోహం అన్నారు. మతం మారిన వారు క్రైస్తవులుగా చలామణి అవుతున్నటువంటి వారు సుప్రీంకోర్టు తీర్పును ప్రశ్నిస్తూ పోరాటం చేస్తామనడం అంబేద్కర్ గారి పైనే, అంబేద్కర్ ఆశయాలపైనే ఎదురు దాడి చేసినట్లు అని బాలస్వామి తెలిపారు. రిజర్వేషన్లు పొందుతూ మతం మారిన వ్యక్తులు అంబేద్కర్ గారి ఆశయాలను ప్రశ్నించే స్థాయికి ఎదగడం విడ్డూరమన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలి కానీ, వాటిని వక్రీకరించే వ్యవహారం చేయడం దుర్మార్గమన్నారు.

హిందూ, బౌద్ధ, సిక్కు మతాలలో మాత్రమే సామాజిక అసమానతలు, వివక్ష ఉన్నదని, కాబట్టి ఆయా మతాల వారికి మాత్రమే రిజర్వేషన్లు వర్తిస్తాయి అని బాలస్వామి చెప్పారు. ఈ విషయంలో గ్రామీణ స్థాయి నుంచి మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఒకవేళ హిందూ ధర్మం నచ్చకపోయినట్లయితే స్వచ్ఛందంగా హిందుత్వంలోని సర్టిఫికెట్ వీడి, బీసీ సర్టిఫికెట్ పొంది క్రైస్తవ మతం ఆచరించుకోవడంలో ఎవరికి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు.

బీసీలు, ఓసీలు, ఎస్టీలు కూడా హిందుత్వాన్ని వీడి సర్టిఫికెట్ ఆధారంగా లబ్ధి పొందుతున్నారని, అది కూడా ద్రోహం అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ స్కీం కూడా వీడాలన్నారు. తమకు హిందూ జీవన విధానం నచ్చకపోతే వెంటనే ఆ సర్టిఫికెట్లు కూడా రద్దు చేసుకొని, నచ్చిన మతాన్ని స్వీకరించుకోవచ్చు. కానీ హిందూమతం ఆధారంగా సర్టిఫికెట్ పొంది ప్రభుత్వ ఫలాలు అనుభవిస్తామంటే అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు కోసం ఆయా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాలస్వామి సూచించారు. చదువుకున్న ప్రతి ఒక్కరిని అవగాహన పరిచి, అక్రమ ఫలాలు అనుభవిస్తున్న వారి భరతం పట్టడం కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మతం మారిన వారి సర్టిఫికెట్ రద్దు కోసం ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. రిజర్వేషన్లలో రాజకీయ పదవులు అనుభవిస్తున్న నాయకులు వారి ఒరిజినల్ మతం ఏమిటో, ఆచరిస్తున్న జీవన విధానం ఏదో ప్రజలకు స్పష్టం చేయాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్రం ధర్మచార్య సంపర్క ప్రముక్ పగుడాకుల బాలస్వామి నిలదీశారు.



## మేము అమృత్ జల పథకం కు భూమి ఇవ్వం పంట ధ్వంసం చేస్తే ఉరుకోం

### అధికారులు తీరుపై ఆగ్రహ వ్యక్తం చేసిన రైతులు

### ప్రజా ప్రతినిదులు న్యాయం చేయాలి

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అమృత్ పథకం భూమి భాదితులు కుర్మా మల్లారెడ్డి ,కుర్మ నారాయణ రెడ్డి ,కుర్మా ప్రేమ్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతు ఐకెపి భవనం దగ్గర ఇరువై గుంటల భూమిని అమృత్ పథకం ట్యాంక్ నిర్మాణం కోసం మా అనుమతి లేకుండ నియంతృత్వం తో అధికారులు ప్రతిపాదనలు చేపట్టారని అని మా పంట భూమిని లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారని మేము ఇచ్చుటకు సిద్ధంగా లేమనిస్పష్టం చేశారు. నష్ట పరిహారం తీసుకుని భూమిని మాకు ఇవ్వాలని అధికారులు వారం రోజుల అల్టిమేటం ఇచ్చారని మాకు ఉన్నది ఈ కొద్దీ భూమి అని ఇది ఇలా ప్రభుత్వం తీసుకుంటే మా బ్రతుకులు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేసారు,మాకు న్యాయం చెయ్యాలని కోరుతు ,ఎమ్మెల్యే ఎంపీ విజ్ఞప్తి లకు వినతి పత్రాలు ఇచ్చామని వారు వేరే భూమి చూడాలని చెప్తున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణంలోని రెవెన్యూ సర్వే నెంబర్ లు [988/2/1/1/,] [988/2/1/2/1] [988/2/1/3/1] గల మా భూమిలో ఇప్పటి వరకే మేము గ్రామ అభివృద్ధి కోసం ఐకెపి భవనం కు గతంలోనే భూమిని దానం ఇచ్చామని మా దాతృత్వాన్ని గుర్తించి ప్రభుత్వ అధికారులు మాకు న్యాయం చేయవలసింది పోయి అన్యాయంగా పంట భూమిని లాక్కోవాలని చూడడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇకనైనా మా భూమిలో పెట్టిన అమృత్ ప్రతిపాదనను అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేసారు. మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి మాట్లాడుతు బలవంతంగా నిరుపేద రైతులు భూమిని లాక్కోవాలని చూడడం సరికాదని అన్నారు గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు సహకారంతో రైతులం అయిన మేమే భూములు దానమిచ్చి గ్రామ అభివృద్ధికి దోహద పడ్డామని,ఇలా బలవంతంగా భూమిని లాక్కోవడం ఎక్కడ చూడలేదని రైతుల అనుమతి లేకుండ వారి భూమిని సర్వే చేయడం గ్రామ సభ పెట్టి ఆమోదించడం నష్టపరిహారం తక్షణమే ఇస్తాం అనడం ఇలా ప్రతి అంశంలో అధికారులు కుట్ర పూరితంగా వ్యవహరించారని,అని వేరే చోట దాత భూమిని ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నప్పటికి ఇదే భూమి కావాలని అధికారులు పట్టు పట్టడం సరికాదని తక్షణమే ఈ పేద రైతుల భూమిలో పెట్టిన అమృత్ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో రాము లింగ రెడ్డి , జలపతి లక్ష్మారెడ్డి ,లింగ రెడ్డి ,వేణు ,గంగాధర్ , సురేందర్ పాల్గొన్నారు.

## ఎంజేపీటిబీసీడబ్ల్యూ పాఠశాలలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం!

### విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం!

### విద్యార్థులు తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలి: డీసీపీ బి, రామ్ రెడ్డి



సుల్తానాబాద్, వాయిస్ టుడే : సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్ర కుమార్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని ఎంజేపీటిబీసీడబ్ల్యూ పాఠశాలలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి, రామ్ రెడ్డి , ఏసీపి జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోలీస్ అధికారులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి అభిప్రాయాలు తెలుసుకుని, ట్రాఫిక్ నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన లో భాగంగా విద్యార్థులకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, రోడ్డును సురక్షితంగా దాటే విధానం వంటి ముఖ్యమైన అంశాలపై వివరంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించమని చెప్పాలని డీసీపీ సూచించారు. కుటుంబ స్థాయిలో మార్పు తీసుకురావడంలో విద్యార్థుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు వారి భవిష్యత్తు లక్ష్యాలపై విలువైన సూచనలు, క్రమశిక్షణ, కృషి, మంచి అలవాట్లు జీవితంలో విజయం సాధించడానికి అవసరమని తెలిపారు. కార్యక్రమం అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి సమూహ భోజనం చేసి విద్యార్థులతో సాన్నిహిత్యం పెంచుతూ, పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, బాధ్యతా యుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తోంది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని డీసీపీ తెలిపారు.




## ఎస్సై ఆంజనేయులును సన్మానించిన బీసీ సంఘం నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 16: పిట్లం: పిట్లం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును బుధవారం కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో సంఘ నాయకులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ పిట్లం పరిధిలో శాంతిభద్రతలు కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖతో సహకరించి గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్ రాజ్, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు వడ్ల నవీన్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అఫ్రోజ్, యువ నాయకుడు జావిద్ తదితరులు పాల్గొన్నారు.



## కాసాల పంచాయతీ జనరల్ బాడీ మీటింగ్ బైకాట్

### సర్పంచి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన వార్డు సభ్యులు

వాయిస్ టుడే నర్సాపూర్ హత్నూర : మండలంలోని కాసాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశాన్ని మెజారిటీ వార్డు సభ్యులు బైకాట్ చేశారు.సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.పాలకవర్గం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని వారు ఆరోపించారు. పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ గ్రామంలో తలెత్తిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో సర్పంచి వెనుకడుగు వేస్తున్నారని వారు మండిపడ్డారు.గత నాలుగు నెలలుగా గ్రామ సభల్లో,జనరల్ బాడీ సమావేశాల్లో సమస్యలను గుర్తించడం,తీర్మానాలు చేయడం తప్పా అభివృద్ధి శూన్యమని వారన్నారు. త్రాగు నీటి సౌకర్యం,మురికి కాలువల నిర్మాణం, విద్యుత్తు స్తంభాల పటిష్టం,దోమల నివారణకు పారిశుధ్య చర్యలు లాంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా సర్పంచి నిర్లక్ష్యంగా,ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు.వార్డుల వారిగా ఆయా వార్డుల్లో తిష్టవేసిన సమస్యలను సర్పంచి దృష్టికి తీసుకెళ్లగా ఎవరి వార్డు సమస్యలను ఆ వార్డు మెంబరే సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని గట్టిగా వారిస్తున్నారని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిత,సులోచన,ప్రమీల,అనిత,షైనాజ్, ప్రతాప్,సాగర్,నగేష్ తదితరులు ఉన్నారు.

## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### రాయికల్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద భీమా చెక్కు పంపిణీ

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుడైన కండ్లపెల్లి సాయిరాజ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద భీమా సౌకర్యం ఉండగా నామిని గా ఉన్న అతని తల్లి కండ్లపెల్లిలక్ష్మి కి లక్ష రూపాయల చెక్కును రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగార్జున చేతుల మీదుగా గాయత్రి బ్యాంక్ ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ శ్రీ ఎస్.మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము మరియు జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ ఆర్ ఐ దాసరి పద్మయ్య,రామకృష్ణ గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## గోసంగి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కలమడుగు తిరుపతి

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణానికి చెందిన కలమడుగు తిరుపతి గోసంగి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయనకు రవీంద్ర భారతి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే దళిత రత్న అవార్డు ను డా "బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావ కమిటీ వైస్ ఛైర్మన్ 57 ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం చేతుల మీదుగా అవార్డు అందచేశారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం 16 ఏప్రిల్ 2026



## పిట్లం బయట సెంటర్లో ఉచిత ఫిజియోథెరపీ చికిత్స శిబిరం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో భవిత సెంటర్లో ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. పిల్లల్లో కనిపించే శారీరక సమస్యలను గుర్తించి అవసరమైన చికిత్సలు అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి డా. వి. శారిక హాజరై పిల్లలను పరిశీలించి ఫిజియోథెరపీ చికిత్సలు అందించారు. అలాగే శరీర ఎదుగుదలలో వచ్చే సమస్యలు, కదలికల లోపాలు, నొప్పులు తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలు కనిపించిన వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవిసింగ్, ఎస్.ఏ. సంతోష్ రెడ్డి, ఐఈఆర్పీ ఎం. కమల్ కిషోర్, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ చిన్నారులకు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-15 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం మిర్యాల సుజాత పాఠశాల ఆవరణలో సుమారు యాభై వేల రూపాయల విలువచేసే ఆట వస్తువులను స్కూల్ పిల్లల ఆటల కొరకు అమర్చడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై, రిబ్బన కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధికారి ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతూ, పిల్లల మానసిక వికాసానికి ఆటలు, ఎంతో అవసరమని,ఆటల ద్వారా చిన్నారుల్లో ఆనందం ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి,కవిత స్థానిక కౌన్సిలర్ సిద్ధ తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## పైప్ లైన్ లీకేజీలకు మరమ్మతు పనులు

### 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని

ముక్తల్ ఏప్రిల్ 15 వాయిస్ టుడే ప్రతినిధి: మున్సిపాలిటీలోని 16వ వార్డు బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి ఇతర వార్డులకు నీటిని పంపింగ్ చేసే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడగా... వాటికి సంబంధించి మరమత్తు పనులను 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని బుధవారం పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ.. 16 వార్డుకు సంబంధించినవే కాకుండా.. ఇతర వార్డులకు సైతం మంచినీటి సరఫరా జరిగే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడితే..బాధ్యతగా తీసుకొని మున్సిపాలిటీ సిబ్బందితో సమన్వయం చేసుకొని లీకేజీల మరమ్మతులు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టామని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తమ మీద బురద జల్లడం పద్ధతి కాదని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ... సమస్యలను పరిష్కరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటున్నామని.. 16 వార్డు ప్రజలకు అందరికీ ఈ విషయం తెలుసని చురకలంటించారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 16 వార్డుకు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ

దంతాలపల్లి ఏప్రిల్15(వాయిస్ టుడే):- దంతాలపల్లి మండలంలో బుధవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి భూక్య సరిత ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా దంతాలపల్లి మరియు పెద్ద ముప్పారం లోని ఫర్టిలైజర్ షాపుల్లో తనికీలు నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల డీలర్లకు పలు సూచనలు చేసి, డీలర్లు అందరు యూరియా ని కేవలం ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి అని నేరుగా చేయకూడదని సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇటీవల ప్రభుత్వ నిషేధించిన పారాక్వాట్ మరియు గ్లయిఫోసేట్ గడ్డి మందులను డీలర్లు ఎవరూ కూడా విక్రయించకూడదని ఆదేశాలు ఇచ్చామన్నారు. అదేవిధంగా రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రతి ఒక్క డీలరు అధికృత విత్తనాలను మాత్రమే విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని,తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాలతో మళ్లీ అగ్రస్థానంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్

## విద్యలో విశ్వసనీయ బ్రాండ్‌గా మరో మైలురాయి







వరంగల్ ( వాయిస్ టుడే) ఏప్రిల్ 14 : వరంగల్ నగరం లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, బుధవారం ప్రకటించిన జదీూజు 10వ తరగతి ఫలితాల్లో మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణత సాధించి, నాణ్యమైన విద్యలో తన స్థిరమైన విశ్వసనీయతను మరోసారి నిరూపించింది.

మొత్తం 500 మార్కులకు గాను సముద్రాల సంజయ్ 482 మార్కులు (96.4%) సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. మహమ్మద్ అమీర అర్బాజ్ 478 మార్కులతో 2 వ స్థానంలో, బొబ్బల అశాంక్ రెడ్డి 471 మార్కులు సాధించి 3 వ స్థానంలో తమ ప్రతిభను చాటారు.

మొత్తం 56 మంది విద్యార్థుల్లో

10 మంది 90% పైగా మార్కులు సాధించగా

24 మంది 80%

17 మంది 70%

5 మంది 60% పైగా మార్కులు సాధించడం గమనార్హం.

మొత్తం విద్యార్థుల్లో 61% మంది విద్యార్థులు 80% మార్కులకు పైగా సాధించినవారు ఉన్నారు.

మొత్తం 100 మార్క్స్ కు గాను సబ్జెక్ట్ ల వారీగా అత్యధిక మార్క్స్ సాధించిన వివరాలు:

ఇంగ్లీష్ - 99/100, తెలుగు - 98/100, హిందీ - 90/100, మ్యాథ్స్ - 92/100, సైన్స్ - 93/100, సోషల్ -- 95/100, ఐటీ -- 100/100 మార్కులు.

స్కూల్ చైర్మన్ లయన్ డా. నడిపెల్లి వెంకటేశ్వరరావు మార్గదర్శకం లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక సదుపాయాలు, క్రమబద్ధమైన అకడమిక్ ప్లానింగ్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. డైరెక్టర్ నడిపెల్లి అన్వేష్ రావు మాట్లాడుతూ, "480 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 11వ క్లాస్ నందు ఫ్రీ ఎడ్యుకేషన్, 90% పైగా సాధించిన వారికి 75% ఫ్రీ, 85% పైగా మార్క్స్ సాధించిన వారికి 50% ఫీజుల్లో ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామనీ అన్నారు. ప్రతిభను ప్రోత్సహించడం మా లక్ష్యం" అని అయన అన్నారు. బిర్లా ఓపెన్ మైండ్స్ -- అకడమిక్ ఎక్సలెన్స్, హోలిస్టిక్ డెవలప్మెంట్, మరియు భవిష్యత్తుకు బలమైన పునాది కల్పించే ఉత్తమ విద్యాసంస్థగా మరోసారి నిలిచింది. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు మరియు కృతజ్ఞతలు వారు తెలిపారు.




## ఆర్టీసీ ఉద్యోగుల రోడ్డు భద్రతా ర్యాలీ

తొర్రూరు, ఏప్రిల్ 15 వాయిస్ టుడే : ఆర్టీసీ తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆధ్వర్యంలో బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు రోడ్ భద్రతా ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ తొర్రూర్ డిపో ఉద్యోగులు స్థానిక బస్ డిపో నుండి తొర్రూరు పట్టణంలోని గాంధీ సెంటర్ వరకు ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా ఇంటికి వెళ్దాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వద్ద స్థానిక ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ డ్రైవర్లు వాహనాలు నడపాలని, మద్య సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు . డిపో మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల పై వెళ్లేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ, ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , ఎంఎఫ్ విజయ్ కుమార్, ఎస్టిఐ రజిత రెడ్డి, సూపర్వైజర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటర్ రాష్ట్రస్థాయి 4వ ర్యాంకర్ గడల రాంచరణ్‌కు ఘనసన్మానం

తొర్రూరు, ఏప్రిల్ 15 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు దక్కించుకొని తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ సందర్భంగా హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాల క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కే ఎల్ ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు ,తిరుపతి తదితరులు ఇంటర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 993 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించిన గడల రామ్ చరణ్ శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి విద్యా లోకానికి చాటిచెప్పిన గడల రామ్ చరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో కూడా రామ్ చరణ్ ఇదేవిధంగా భవిష్యత్తులో రాణించి తను ఎంచుకున్న మార్గంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సన్మానం పొందిన గడల రామ్ చరణ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపక బృందం కృషి అంకితభావంతో చేసిన విద్యాబోధన, కళాశాల యాజమాన్యం, తమ కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహం కారణంగానే ఇంటర్ ఫలితాలు రాణించి రాష్ట్రస్థాయిలో 4 ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నాడు. సందర్భంగా ప్రతిభ కళాశాల అధ్యాపకులకు యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్లు కే ఎల్ ఎన్ ఆచార్య , కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, శ్రావణ్ రావు, తిరుపతి, కళాశాల సిబ్బంది పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ నగరగారి ప్రీతం ఘన స్వాగతం పలికిన సందెల విజయ్ కుమార్



కాజీపేట,వాయిస్ టుడే:లి దళితుల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దళితులు అభివృద్ధి చెందాలని ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ నగరిగారి ప్రీతం అన్నారు. మంగళవారం వరంగల్ నగరానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంకు కాజీపేటలో 47వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల విజయ్ కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం చైర్మన్ ప్రీతం కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ విద్య,ఉపాధి అవకాశాలు,స్వయం ఉపాధి పథకాల ద్వారా ఎస్సీ వర్గాల అభివృద్ధి సాధించేందుకు ఎస్సీ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటామని ప్రీతం స్పష్టం చేశారు. దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై నాయకులతో చర్చించారు. ప్రీతంను కలిసిన వారిలో డాక్టర్ పెరమళ్ళ రామకృష్ణ,ఆరూరి సాంబయ్య,దబ్బెట రమేష్,అర్షం అశోక్,గాడల అశోక్,ప్రవీణ్,రవి,చింటూ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన దళితరత్న అవార్డు గ్రహీతలు

కాజీపేట,వాయిస్ టుడే: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన దళిత రత్న అవార్డులను మంగళవారం రాత్రి హైదరాబాద్ రవీంద్ర భారతిలో అందజేశారు. కాజీపేటకు చెందిన అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య, మాదిగ మహాజనుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గబ్బెట శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు నీరటి సాయిరాజ్,షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా నాయకులు కొడవటి రవి లకు రాష్ట్ర అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డులను వివిధ దళిత సంఘాల రాష్ట్రస్థాయి నాయకులు మరియు అధికారులు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు బుధవారం అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పసునూరి మనోహర్ మరియు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాచ్ పాయిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు సీనపల్లి కొమురయ్య, ఎర్ర చంద్రమౌళి, పరంజ్యోతి, గుర్రపు యాదగిరి, శ్రీనివాస్,రమేష్ తదితరులు ఉన్నారు.



## యోగా శ్రేష్ఠ అవార్డు అందుకున్న వేల్పుల రాజమౌళి

ఖమ్మం, ఏప్రిల్ 15 ( వాయిస్ టుడే ): ఇటీవల బెంగళూరులో జరిగిన యోగా జాతీయ ఛాంపియన్షిప్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కొత్తగూడెం లోని రుద్రంపూర్ నివాసి వేల్పుల రాజమౌళి ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా యోగా శ్రేష్ఠ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి యోగ మరియు ఎక్సర్సైజెస్ లాంటివి ప్రతిరోజు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా తో ఎంతోమందిని ఆరోగ్యవంతులను చేస్తున్న వేల్పుల రాజమౌళి ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని ఆయన అన్నారు ఈ సందర్భంగా వేల్పుల రాజమౌళి మాట్లాడుతూ యోగా జీవితంలో ఒక భాగం అని దీని సాధన చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఇది చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు ఈ అవార్డు వేల్పుల రాజమౌళి దక్కించుకోవడంతో కొత్తగూడెం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# ఆర్టిజన్స్ పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**ప్రజలకు వెలుగులు అందిస్తున్న ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు**

**కాంగ్రెస్‌కు కరెంట్ షాక్ తగులుతుంది**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు టర్మినేట్ చేస్తారు..**

**విద్యుత్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి**

**మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ: విద్యుత్ ఆర్టిజన్స్,అన్ మ్యాన్డ్ వర్కర్ల డిమాండ్ల సాధన పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. 26 వేల విద్యుత్ ఉద్యోగులకు,వారి కుటుంబాలకు గులాబీ శ్రేణులు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ నక్కలగుట్ట లోని టీజీఎన్పీడీసీఎల్ కార్యాలయం మరియు ములుగు రోడ్డులోని టీజీ ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉద్యోగులు చేపట్టిన ధర్నా వేదికలకు వినయ్ భాస్కర్ హాజరై సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్టిజన్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యుత్ డిపార్ట్‌మెంట్‌లో రిటైర్మెంట్స్ తప్ప రిక్రూట్మెంట్స్ లేవని..తెలంగాణ ప్రజలకు వెలుగులు అందిస్తున్న ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు అలుముకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యోగులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వపు కరెంట్ కట్ చేస్తారని హెచ్చరించారు. దేశంలోనే విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్‌గా నిలిచింది అంటే మరియు తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నంబర్ 1గా నిలిచిందంటే కారణం విద్యుత్ ఉద్యోగులేనని కొనియాడారు. విద్యుత్ ఉద్యోగుల 100 ఏండ్ల సభ హైదరాబాద్‌లో జరిగిన నాడు కేసీఆర్ ఉద్యమ నేతగా ఆ సభలో పాల్గొని విద్యుత్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల జీతాలు పెంచిందని,ఆర్టిజన్లను గుర్తించి వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నించిందని తెలిపారు. ఈ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని మాట తప్పిందని,ఆర్టిజన్ల డిమాండ్లు న్యాయమైనవని అన్నారు. ఆర్టిజన్ల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ,కేటీఆర్,హరీష్ రావు అండగా ఉండి ధర్నాల్లో సైతం పాల్గొన్నారని తెలిపారు.

**ఆర్టిజన్ల ప్రధాన డిమాండ్లు అయినటువంటి**

**ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేయాలి..**

- క్రమం తప్పకుండా పదోన్నతులు ఇవ్వాలి..
- కార్మిక చట్టాల ప్రకారం సెలవులు ఇవ్వాలి..
- అన్ మ్యాన్డ్ ఉద్యోగులను ఆర్టిజన్లుగా గుర్తించాలి..
- పీస్ వర్క్,వాచ్ మెన్,స్పాట్ బిల్డర్స్ వంటి వారికి వేతనాలు పెంచాలి.. ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ ఉద్యోగులకు 60 లక్షల బీఆర్ఎస్ శ్రేణులు మద్దతుగా ఉన్నారని.. విద్యుత్ ఆర్టిజన్స్ ఉద్యోగుల హక్కుల సాధన ఉద్యమంలో కలిసి పోరాడుతామని ప్రకటించారు. ఆర్టిజన్స్ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించడంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులను టర్మినేట్ చేస్తామని అధికారులు బెదిరిస్తున్నారని,ఒకవేళ ఒక్క ఉద్యోగిని తొలగించినా ఈ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు టర్మినేట్ చేస్తారని హెచ్చరించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని,విద్యుత్ ఉద్యోగులను సైతం మోసం చేసిందని మండిపడ్డారు. ఇటీవలే హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంకు చెందిన పున్నం చందర్ అనే ఆర్టిజన్ కరెంట్ పోల్ నుంచి పడిపోయి చనిపోయాడని..ఆ కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఆర్టిజన్స్ కష్టాలు తెలిసిన వ్యక్తిగా,ఒక విద్యుత్ ఉద్యోగి కొడుకుగా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సోదా కిరణ్,బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్,గొర్రె విజయ్, ఈసంపెల్లి సంజీవ, గంద్రకోట రాకేష్ యాదవ్,వీరు,తక్కెళ్లపల్లి వినీల్ రావు,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## యోగా శ్రేష్ట అవార్డు అందుకున్న వేల్పుల రాజమౌళి



ఖమ్మం, ఏప్రిల్ 15 ( వాయిస్ టుడే) : ఇటీవల బెంగళూరులో జరిగిన యోగా జాతీయ ఛాంపియన్షిప్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కొత్తగూడెం లోని రుద్రంపూర్ నివాసి వేల్పుల రాజమౌళి ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా యోగా శ్రేష్ట అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి యోగ మరియు ఎక్సర్సైజెస్ లాంటివి ప్రతిరోజు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా తో ఎంతోమందిని ఆరోగ్యవంతులను చేస్తున్న వేల్పుల రాజమౌళి ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని ఆయన అన్నారు ఈ సందర్భంగా వేల్పుల రాజమౌళి మాట్లాడుతూ యోగా జీవితంలో ఒక భాగం అని దీని సాధన చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఇది చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు ఈ అవార్డు వేల్పుల రాజమౌళి దక్కించుకోవడంతో కొత్తగూడెం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న అక్కనపల్లి కరుణాకర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 15: బోయినపల్లి మండలం స్తంభం పల్లి కి చెందిన అక్కనపల్లి కరుణాకర్ దళిత రత్న అవార్డు అందుకున్న సందర్భంగా.... గ్రామ లిసర్పంచ్ అశోక్ గౌడ్‌లి, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, మాజీ సర్పంచ్ బీరవెల్లి వెంకటేశ్వరరావు , మాజీ ఉపసర్పంచ్ బీరవెల్లి వెంకటేశ్వరరావు, చెన్నాడి శ్రీనాథ్ రావు, చెన్నాడి వెంకటేశ్వరరావు, ముచ్చ లింగారెడ్డి, అల్లూరి నరసింహారెడ్డి, అల్లూరి రవీందర్ రెడ్డి, రాచర్ల రాజేశం, వార్డు సభ్యులు అక్కేనపల్లి మధుకర్, చంద్రగిరి వెంకటేష్ మరియు ముత్యపు పరుశురాం, ఎర్రం రమేష్ రెడ్డి , కొట్టే పెల్లి అనిల్, గంగాధర తిరుపతి, అక్కని పెల్లి శంకరయ్య తదితరులు పాల్గొని సన్మానించి అభినందించడం జరిగింది. అనంతరం తనను సన్మానించి అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మల్టీపర్పస్ పార్క్ వద్ద చలివేంద్రం ప్రారంభించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మల్టీపర్పస్ పార్క్ సమీపంలోని కార్ టాక్సీ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి,కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.అజీమ్ ఉల్లా ఖాన్ మరియు ఖాజా ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల అశోక్, నిర్వాహకులు అజీమ్ ఉల్లా ఖాన్, ఖాజా ఖాన్,కార్ టాక్సీ స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.



## నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ యాక్షన్ ప్లాన్ పై సమీక్ష.**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 15 ( వాయిస్ టుడే): ప్రభుత్వ పథకాలకు నిబంధనలకు అనుగుణంగా అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన " డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ" సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ యాక్షన్ ప్లాన్-2025-26 కి సంబంధించిన అంశాలు, మండలవారీగా లక్ష్యాలను కమిటీ ముందు ప్రవేశ పెట్టి వారి సంయుక్తంగా ఆమోదం పొందటం జరిగింది. అలాగే లబ్ధిదారుల ఎంపిక కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 గైడ్ లైన్స్ ప్రకారంగా "మండలస్థాయి ఎంపిక కమిటీ"ని ఏర్పాటు చేశారు. ఈడీ ఎస్సీ కార్పొరేషన్ కింద వ్యవసాయ రంగం ( సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్), పశు పోషణ రంగం ( 2 మిల్క్ అనిమల్స్), రవాణా రంగం ఈవీ త్రీ వీలర్స్ (గూడ్స్), ఈవీ త్రీ వీలర్స్ (ప్యాసింజర్స్), ఈవీ టు వీలర్స్ పరికరాలు సబ్సిడీ పై అందుబాటు లో ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల, మండల స్థాయిలో లక్ష్యాల కేటాయింపు అన్నీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో చేయాలని సూచించారు. సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జనరల్ మేనేజర్ (జిల్లా పరిశ్రమలు) హనుమంతు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందన

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 15 (వాయిస్ టుడే); ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లా లోని ప్రథమ సంవత్సరం లో సిరిసిల్ల కేజీబీవీ,బీపీసీ లో కీర్తన 436/440, మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీ లో బీ మమత 466/470, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీ లో జీ మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూ లో ఎల్ శృతికి490 /500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, మర్రిపల్లి కేజీబీవీలో జీ శ్యామల ఎంపీసీ లో 984/1000 మార్కులు సాధించిన సందర్భం గా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువ గా వారిని అభినందిం చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదల తో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు.కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతగా బొల్లె కుమార్




కాజీపేట,వాయిస్ టుడే: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవ కమిటీ ప్రకటించిన దళిత రత్న అవార్డులలో కాజీపేట అంబేద్కర్ నగర్ కు చెందిన బొల్లె కుమారస్వామి దళిత రత్న అవార్డు గ్రహీతగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల కమిటీ కో చైర్మన్లు దొమ్మాటి సుదర్శన్ బాబు,అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. తనకు అవార్డు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు కమిటీ సభ్యులకు కుమారస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## ఎం.ఏ. రషీద్‌కు 'డాక్టరేట్'

**ఘనంగా సన్మానించిన తుంబూరి దయాకర్ రెడ్డి**



ఖమ్మం, ఏప్రిల్ 15 ( వాయిస్ టుడే): నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన ఎం.ఏ. రషీద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా, లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. మంగళవారం ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రషీద్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత చదువుల్లో రాణించి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని రషీద్‌ను కొనియాడారు. అలాగే, సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న లైఫ్ లైన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు తుంబూరి దయాకర్ రెడ్డిని కూడా గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీమియాతో పాటు షేక్ హసన్, షేక్ నజీరుద్దీన్, షేక్ బాబు సాహెబ్, షేక్ చందుపాషా, షేక్ అమీర్, ఖలీల్, ఇమామ్, కృష్ణమూర్తి, రహీం, జుల్ఫికర్ అలీ, శంషుద్దీన్, అహ్మద్ మరియు ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ రమాకాంత్

బోయినపల్లి ఏప్రిల్ 15 : బోయినపల్లి మండల కేంద్రం లోని ఆనంద్ విద్యానికేత్ పాఠశాల లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ గురించి ఎస్ ఐ రమాకాంత్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపవద్దని ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని,హెల్మెట్ ధరించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను కూడా వాహనాలు నడపడం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులతో ఉత్తరాలు రాయించారు.ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రమదానం నిర్వహించారు బోయినపల్లి గంగాధర ప్రధాన రహదారిలో ఉన్న మట్టిని తొలగించి పలుచోట్ల గుంతలను పూడ్చివేశారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలు విధిగా పాటించాలన్నారు వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగివుండి వాహన తనిఖీల సమయాల్లో ప్రజలు సహకరించాలని అన్నారు.ఏఎస్ఐ గంగరాజు, హెడ్ కానిస్టేబుల్ కనకయ్య కానిస్టేబుళ్లు కరీం పరుశురాం తదితరులు ఉన్నారు



## బోయినపల్లి తాసిల్దారుగా షరీఫ్ మొయినోద్దీన్

బోయినపల్లి ఏప్రిల్ 15 : బోయినపల్లి తాసిల్దార్ గా షఫీ మొయినుద్దీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ కాలే నారాయణరెడ్డి బదిలీల్లో భాగంగా వీర్నపల్లి మండలానికి వెళ్లడంతో కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న షఫీ మొయినుద్దీన్ బోయిన్పల్లికి బదిలీపై వచ్చారు తాసిల్దార్ ను ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్,నాయకు మెరుపుల జలంధర్ ,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ మాజీ సర్పంచ్ సంభ లక్ష్మీరాజం ఏఎంసి మాజీ డైరెక్టర్ ఏం రెడ్డి సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కు స్వాగతం పలికారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలపై ప్రజలు నేరుగా తహసిల్దారు కార్యాలయం లో సంప్రదించాలన్నారు అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
హైదరాబాద్
గురువారం 16 ఏప్రిల్ 2026



## కరీంనగర్ రోల్ మోడల్‌గా నిలవాలి

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలి**

**అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): జిల్లాలో నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలను అత్యంత పకడ్బందీగా,ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.ఈ నెల 16వ తేదీ గురువారం మండల స్థాయిలో జరిగే సమావేశాల నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీడీవోలు,ఎంఈఓలు, ఎంపీవోలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయి సమావేశాలను విజయవంతం చేయడానికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.సంక్షేమ పథకాల వారీగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు.రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించాలన్నారు.మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్య,వైద్యం,మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమం,రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని,అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు.అదేవిధంగా,రోడ్డు భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేయాలని, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు.జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,డీపీఓ జగదీశ్వర్, ఇన్‌చార్జి సీపీఓ రామ్ దత్తారెడ్డి,డీఎంహెచ్వో వెంకటరమణ,జెడ్పీ సీఈఓ శ్రీనివాస్,డీఎస్ఓ నర్సింగరావు,డీఆర్డీఓ శ్రీధర్, సంక్షేమ అధికారి సరస్వతి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం: తీట్ల రమేష్ బాబు

కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్.పేద ప్రజలకు అవసరమైన విద్య,వైద్య సదుపాయాలకు సంబంధించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనంలో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్మికి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చారు.మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కంటి పరీక్షలు,శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పనలో కార్పొరేటు కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాల కోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంభాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్,న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, వార్డు సభ్యులు చెన్నబోయిన రవి, పాశం రాఘవరెడ్డి,ఎల్కపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్,జనార్ధన్ రావు, రవికుమార్,వరుణ్ పాల్గొన్నారు.

## ఎస్సై ఆంజనేయులును సన్మానించిన బీసీ సంఘం నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 16 పిట్లం: పిట్లం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును బుధవారం కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో సంఘ నాయకులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ పిట్లం పరిధిలో శాంతిభద్రతలు కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖతో సహకరించి గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్ రాజ్, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు వడ్ల నవీన్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అఫ్రోజ్, యువ నాయకుడు జావిద్ తదితరులు పాల్గొన్నారు.



# పోటురంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భారీ నిరసన ప్రదర్శన



ఖమ్మం, ఏప్రిల్ 15 ( వాయిస్ టుడే): సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ( ఎన్ఐఏ) పెట్టిన దేశద్రోహం, ఉప, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, జి రామయ్య డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూట రంగారావు గారి మీద పెట్టిన అక్రమ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోబుధవారం ఖమ్మంలో స్థానిక ప్రవీణ్ గ్రౌండ్ నుండి వైరా రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీనీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ,బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అధినేతలైన అమిత్ షా, మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కలిగివున్నాడని ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులను ఇస్తున్నారనివారు విమర్శించారు. బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలు, మారనకాండలను ప్రశ్నించి, వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలను మనిషి వేస్తున్నందుకు, తుడిచిపెడుతున్నందుకు, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరస్తు నందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని ఆమె విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతెన్ను లను ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్న దని వారు విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా,వరవర రావు, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క, గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అత్రాస్లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే,న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్ర ప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ విప్లవ పార్టీఆధ్వర్యలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలియపరిచారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర పద్ధతులలో నోటీసులను బనాయిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న జన్మకారులను ఉద్యమాలను చూసి, దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంగానీ పోటు రంగారావు కానీ హింసకు వ్యతిరేకమని, చట్టబద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ, ఇటువంటి ఉద్యమాలను కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో, దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాడని లాంటి కుట్టపూరితమైన, అక్రమంగా నోటి సులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని ప్రేమిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సి.వైపుల్లయ్య, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సిరో మణి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శివలింగం,బందెల వెంకయ్య ఏ వెంకటరెడ్డి,ఖమ్మంజిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు,ఎస్ కె లాల్ మియా, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులుగంటా శ్రీనివాసరావు, తిమ్మిడి హన్మంతరావు తదితరులు ప్రసంగించారు. బీరెల్లి లాజర్, కె శ్రీనివాస్ ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి పి శోభ, సహాయ కార్యదర్శి బల్లె పల్లి వెంకటేశ్వర్లు ప్రదర్శన యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం జిల్లా కోశాధికారి కేలోతు లక్ష్మణ్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్, పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి లక్ష్మణ్, వి వెంకటేష్, హరిచంద్ర ప్రసాద్, కారేపల్లి, కామేపల్లి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, కల్లూరు పెనుబల్లి మండల కార్యదర్శి కే పుల్లారావు, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ కమిటీ నాయకులు పాశం అప్పారావు, పాలేరు డివిజన్ నాయకులు రెంటాల యాదగిరి,కుర్ర వెంకన్న, వీర్ల వెంకట అప్పారావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, విజయ్ ఖమ్మం డివిజన్ నాయకులు తే జా నాయక్ ,కూరాకుల నరసయ్య, కల్లూరు డివిజన్ నాయకులు కొండే వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ నాయకులు జి శివా,ఎస్ కె జానీ,గుణగంటి వీరబాబు, అవిరేణి వెంకన్న, ఎస్ కె సత్తార్ మియా, ధరావత్లక్ష్మణ్, ప్రసాద్, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## నారీశక్తితో నవభారతాన్ని నిర్మిస్తున్న మోదీ ప్రభుత్వం

**బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ**



కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): దశాబ్దాల నిరీక్షణకు స్వస్తి పలుకుతూ నారీ శక్తివందన్ అధినియం ద్వారా ఆడబిడ్డలకు మోదీ అపురూప కానుక అందించి మోదీ ప్రభుత్వం నవ భారతాన్ని నిర్మిస్తుందని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ అన్నారు.ఏప్రిల్ 16 న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియం బిల్లును ప్రవేశపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మహిళా మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోనీ ఎస్ఆర్ఆర్ కళాశాల నుండి పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా మార్క్ ఫెడ్ వరకు స్కూటీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి, నగర మేయర్ కోలగని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల నెరవేరే సమయం వచ్చిందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన ఏ పార్టీ కూడా మహిళల సంక్షేమం,అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# మన ప్రభుత్వ తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలే వాడాలి

**సమీక్ష నిర్వహించిన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**

**కరీంనగర్ జిల్లాలో 2.8 లక్షల ఎకరాల్లో వరి సాగు అంచనా**

**తెలంగాణ ప్రభుత్వ విత్తనాలే విక్రయించాలి**

**విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**



కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): జిల్లాలో రాబోయే వానకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఆడిటోరియం సమావేశ మందిరంలో విత్తన డీలర్లు,సహకార సంఘాల సీఈఓలు,ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కే ప్రతినిధులతోసమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా మన జిల్లాలో తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ కు సంబంధించిన గోదాములను మెడికల్ కాలేజీకీ బదిలీ చేయడం వల్ల గత 3 సంవత్సరాల నుండి జిల్లా రైతులు తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో వెంటనే ప్రభుత్వం నుంచి రంగపేట వద్ద 8 ఎకరాల భూమి శాంక్షన్ చేపించి ఆధునికరణతో కూడిన విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేపించి ఈ వానాకాలం నుంచి మన సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ ను రంగపేట నుంచి నాణ్యమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా రైతులకు సరఫరా చేస్తామని తెలియజేశారు.తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును వివరిస్తూ మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి,నాణ్యత నిర్ధారణ అయిన తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ప్రైవేట్ కంపెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుందని అన్వేష్ రెడ్డి భరోసా ఇచ్చారు.అందుబాటులో మేలైన రకాలు ప్రస్తుత సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని అన్వేష్ రెడ్డి వెల్లడించారు.ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048,కెఎన్ఎం1638 జెజి ఎల్ 27356 రకాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.దొడ్డు రకాల విషయానికి వస్తే కెఎన్ఎం 118,ఎమ్‌టియు 1010 రకాలను నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుమును పిల్లిపెసర రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.డీలర్లు ఎట్టి పరిస్థితులలో సంస్థ విత్తనాలు అమ్మాల్సిందే సహకార సంఘాలు, ఏఆర్ఎస్‌కే కేంద్రాల తీరుపై చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు.కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా,ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు.లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తన దుకాణంలో ఉంచాలని,రైతులకు వాటిని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో సాగు అంచనాలను చైర్మన్ ఈ సందర్భంగా వివరించారు.సుమారు 2.8 లక్షల ఎకరాలు (వరి).విత్తన అవసరం: 60వేల క్వింటాళ్లు.కనీసం 25 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను సర్కారు ద్వారా సరఫరా చేయడం. డీలర్లు,రైతుల హక్కుల పరిరక్షణ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నూతన విత్తన చట్టం గురించి అన్వేష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా రక్షణ కల్పించడంతో పాటు,నిజాయితీగా వ్యాపారం చేసే డీలర్ల హక్కులను కూడా ఈ చట్టం కాపాడుతుంది అని ఆయన వివరించారు.అందరూ సమన్వయంతో పనిచేసి వానకాలాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కోటి మంది రైతులను కోటీశ్వరాలను చేయాలనే సంకల్పం మన మహిళ సంఘాల తోనే సాధ్యం కాబోతుందని,అలాగే మహిళ సంఘాలు మన సీడ్ వ్యాపారములోకి రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మీశ్రా ,జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్,జిల్లా సహకార అధికారి సీడ్ కార్పొరేషన్ మేనేజర్ రాజీవ్ కుమార్ కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మానకొండూర్ ఏఎంసి వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారులు,విత్తన అధికారులు శ్రీకాంత్,మౌనిక,వివిధ మండలాల డీలర్లు,ఎఫ్‌పీఓ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా ఎబివిపికార్యకర్తలపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు



కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లు అర్పిస్తున్న ఎబివిపి కార్యకర్తలపై చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం,ఏసిపి వెంకటస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఎబివిపి రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున ఎబివిపి కార్యకర్తలు విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం నేరమా? అని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శాసనసభ సభ్యుడు అనే స్థాయి మరిచి సిపి గౌస్ ఆలం,ఏసిపి వెంకటస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను దాడికి ఉసిగొల్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదా?ప్రజాస్వామ్యం అంతం అయిందా ?అని ప్రశ్నించారు. అసలు పోలీసులకు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరు ఇచ్చారని అన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు కాంగ్రెస్ పార్టీ తొత్తులుగా పనిచేస్తున్నారని,ఒకవేళ వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేయాలనుకుంటే ఒంటిమీద నుండి ఖాకీ బట్టలు తీసేయాలన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికో,మతానికో, ఒక పార్టీకో చెందిన వాడు కాదని, ఆయన ఈ దేశ ప్రజల సొత్తు అన్నారు. ఈ రోజు విద్యార్థులు, విద్యార్థి పరిషత్ నాయకుల మీద జరిగిన దాడి తెలంగాణ విద్యార్థి సమాజం మీద జరిగిన దాడిగా అభివర్ణించారు. కులం పునాదుల మీద ఒక జాతిని గానీ,నీతిని గానీ నిర్మించలేము అన్న అంబేద్కర్ స్ఫూర్తితో,కులాల కుళ్ళును కడిగేద్దాం అనే అంబేద్కర్ ఆశయంతో ఎబివిపి పనిచేస్తున్నదని అన్నారు. నిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,సమాజ వికాసం కోసం ఇల్లు,వాకిలి వదిలి పనిచేస్తున్న విద్యార్థి పరిషత్ కార్యకర్తలపై దాడిని ఖండిచాల్సిందిగా సమాజానికి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ముందే ఇలాంటి సంఘటనలు జరిగితే ధిక్కెవరని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి, డీజీపీ ఈ ఘటనపై స్పందించాలని, విచక్షణ మరిచి దాడి చేసిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం,ఏసిపి వెంకటస్వామి ఇరువురిని విధుల నుండి తొలగించాలని,దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి పురిగొల్పిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్,జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు,హాస్టల్ కన్వీనర్ భామండ్ల నందు,జోనల్ ఇంచార్జ్ ప్రశాంత్,నాగరాజు సాయి రాజు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): నగరంలోని కోట ఇన్స్టిట్యూట్ రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ ఇంటర్ ఫలితాల ద్వారా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిందని ఇది కరీంనగర్ కు గర్వకారణమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ లోని రేకుర్తి లో గల కెపిఎస్ హైస్కూల్లో కోట రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్లో అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ప్రపంచంలో చదువును మించిన ఆయుధం లేదని కష్టపడి చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారని కోట విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన అంజిరెడ్డి కరీంనగర్ కు రాష్ట్రస్థాయిలో కీర్తి తీసుకురావడం మనందరికీ గర్వకారణం అన్నారు. కోట ఇన్స్టిట్యూట్ అనేది ఇప్పుడు కరీంనగర్లో బ్రాండ్ ఇమేజ్ గా మారిందని రాబోయే రోజుల్లో నెంబర్ వన్ గా కరీంనగర్ ను తీర్చిదిద్దాలనే దానికి కోట విద్యాసంస్థలు బాటలు వేశాయని అన్నారు. ట్రస్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి యొక్క క్రమశిక్షణ అతనిని బ్రాండ్ ఇమేజ్కు దగ్గరగా తీసుకు వెళ్లిందని అన్నారు. కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగానే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయిలో ఫస్ట్ మార్క్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గాలి సౌమ్యశ్రీ 469,ద్వితీయ సంవత్సరం కే సహన శ్రీ 995,ద్వితీయ సంవత్సరం బైపీసీలోజి రోషిని 993,బైపిసి ప్రథమ సంవత్సరంలో పి శరణ్య438 లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి,ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం,సిబ్బంది పాల్గొన్నారు


## విద్యుత్ సమస్యల పరిష్కారానికే వేదికలు -- వినియోగదారుల పట్ల నిర్లక్ష్యానికి కఠిన చర్యలు

### టీజీ ఎన్‌పీడీసీఎల్ ఫైనాన్స్ మెంబర్ దేవేందర్ స్పష్టం




చిగురుమామిడి (వాయిస్ ఆఫ్ ప్రజలు): విద్యుత్ వినియోగదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించడమే లక్ష్యంగా ప్రత్యేక పరిష్కార వేదికలను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీ ఎన్‌పీడీసీఎల్ ఫైనాన్స్ మెంబర్ దేవేందర్ తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకున్నా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో చిగురుమామిడి, నుస్లాపూర్, ఇందుర్తి, గన్నేరువరం మండలాల పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ రమేష్, ఇండిపెండెంట్ మెంబర్ రామారావులతో కలిసి దేవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, వినియోగదారులు తమ సమస్యలను వేదికపై వినిపించగా, అధికారులు వాటిని స్వీకరించి సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందితో చర్చించి అక్కడికక్కడే పలు సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించారు. ముఖ్యంగా విద్యుత్ బిల్లుల లోపాలు, మీటర్ రీడింగ్ సమస్యలు, కొత్త కనెక్షన్ల మంజూరు, తక్కువ వోల్టేజ్, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అనంతరం అధికారులు మాట్లాడుతూ, వినియోగదారుల సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే దిశగా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్, ఏడీ నరేందర్, ఏఈలు ప్రకాష్, అన్వేష్, ఆంజనేయులు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాల సర్పంచులు ఆకవరం భవాని, సాంబారి భారతమ్మ, కొమురయ్య, కాటం సంపత్ రెడ్డి, బోయిని రమేష్‌తో పాటు చిగురుమామిడి, నుస్లాపూర్, ఇందుర్తి, గన్నేరువరం సెక్షన్లకు చెందిన విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో కోతకు వచ్చిన మొక్కజొన్న పంట బూడిద

చిగురుమామిడి, ఏప్రిల్ 15 (వాయిస్ ఆఫ్ ప్రజలు): విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఓ రైతు చెమట చిందించి పండించిన పంట బలైపోయిన ఘటన చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట ఒక్కసారిగా అగ్నికి ఆహుతైపోవడంతో రైతు కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. వివరాల్లోకి వెళ్తే, నవాబుపేటకు చెందిన రైతు బొల్లి సంపత్ (తండ్రి లింగయ్య) వ్యవసాయ భూమి సమీపంలో ఉన్న మరో రైతు కోళ్ల ఫారం కోసం విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు. అయితే ఆ విద్యుత్ తీగలను సరిగా స్తంభాలపై అమర్చకుండా, కేవలం కర్రల సహాయంతో భూమికి అత్యంత సమీపంగా ఏర్పాటు చేయడం ప్రమాదానికి దారితీసింది. బుధవారం మధ్యాహ్నం సుమారు ఒక గంట సమయంలో గాలి ప్రభావంతో విద్యుత్ తీగలు రాపిడికి గురై నిప్పు రవ్వలు చెలరేగాయి. అవి నేరుగా పక్కనే ఉన్న సంపత్ మొక్కజొన్న పంటపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, పంట క్షణాల్లోనే అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, ఫైర్ ఇంజన్ చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చింది. అయితే అప్పటికే కోతకు సిద్ధంగా ఉన్న పంట పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. “మునుపే పలుమార్లు విద్యుత్ తీగల సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేశాం. అయినా స్తంభాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. ఆ నిర్లక్ష్యమే మా పంటను బూడిద చేసింది” అంటూ రైతు తల్లిదండ్రులు లింగయ్య, లక్ష్మీ బోరున విలపించారు. సంఘటన స్థలాన్ని గ్రామ జీపీఓ శ్రీనివాస్ సందర్శించి వివరాలు సేకరించారు. గ్రామస్తులు సంఘీభావంగా రైతు కుటుంబానికి అండగా నిలిచి, నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల పునరావృతమవుతున్న ఇలాంటి ప్రమాదాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## మున్నూరు కాపు కార్పొరేటర్లకు సన్మానం

కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవనంలో మున్నూరు కాపు కుల బాంధవ్యాలకు ఆత్మీయ సన్మానము, కరీంనగర్ కార్పొరేషన్ లో గెలిచిన మున్నూరు కాపు పటేల్ కార్పొరేటర్లకు సన్మానము చేశారు. సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్స్ అందరికీ ఆత్మీయ సన్మానము,శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రము వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన కార్పొరేటర్లకు,కౌన్సిలర్లకు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులకు సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మల్లికార్జున రాజేందర్ పటేల్ కార్పొరేటర్,వారాల నర్సింగం పటేల్,కల్లూరి రాజు రేణుక పటేల్,ఆకుల నందిని ఉదయ్ పటేల్, గుమ్మడి రాజకుమార్ పటేల్,ఆకుల నర్మద నర్సయ్య పటేల్,ఆకుల చిన్న స్వప్న పటేల్,నంది శంకర్ పటేల్,ఎర్రం వెంకటరాజ్యం పటేల్,సాగర్ల హరి పటేల్,బత్తుల రమేష్ పటేల్, కరీంనగర్ జిల్లా కార్పొరేటర్లు,సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లకు ఘనంగా శాలువాతో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఫోటో ఇచ్చి ఘనంగా అందరికీ కొండ దేవయ్య పటేల్ మరియు ట్రస్టు సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్ మహిళా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పూరెల్లి సరోజ మధు పటేల్,రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్, సత్రం ట్రస్ట్ సభ్యులు కూరగాయల కొమురయ్య,నామాల పోశెట్టి,కొండ కనుకయ్య,ఐలవేణి నరసయ్య పటేల్,చిలుక రమేశ్ పటేల్,సత్రం నూతన డైరెక్టర్ వంగల రమేష్ పటేల్, మాజీ కౌన్సిలర్స్ కొండ నరసయ్య పటేల్,మారం కుమార్ పటేల్, సాయిబాబా టెంపుల్ చైర్మన్ వరాల దేవయ్య పటేల్,లంబాడిపల్లె వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ మరాఠీ సత్తన్న పటేల్,వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోహినేని బాలయ్య మరియు బొందిల మహేష్,ప్రెస్ అధ్యక్షులు డాక్టర్ బిక్షపతి పటేల్,నూతముగా పటేల్ సంఘం స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా కరీంనగర్ కాస రాజు పటేల్ ను ప్రకటించారు.



## నాణ్యత విశ్వాసం సేవలతో వినియోగదారుల గుండెల్లో నాగార్జున డెయిరీ ప్రత్యేక స్థానం

### ఒకేరోజు 3నూతన పార్లర్లను ప్రారంభించిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు

కరీంనగర్,ఏప్రిల్ 15(వాయిస్ టుడే): నగరంలో ప్రముఖ పాల సంస్థ నాగార్జున డెయిరీ ఆధ్వర్యంలో కిసాన్ నగర్,రేకుర్తి,కమాన్ ప్రాంతాల్లో ఒకేరోజు మూడు నూతన పార్లర్లను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ విశిష్ట కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు,సీఈవో కృష్ణ ప్రసాద్ ప్రధాన అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పార్లర్లను ప్రారంభించారు. కరీంనగర్ డివిజన్ సేల్స్ మేనేజర్ నోముల పరశురామ్ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు,పెద్ద సంఖ్యలో వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకను మరింత శోభాయమానం చేశారు. ఇరవై సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో నాగార్జున డెయిరీ నాణ్యత, విశ్వాసం,సేవలతో వినియోగదారుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. గ్రామీణ రైతులకు బలమైన ఆధారం,పట్టణ వినియోగదారులకు విశ్వసనీయ బ్రాండ్ గా ఎదిగిన ఈ సంస్థ,ఇప్పుడు మరింత విస్తరణ దిశగా ముందుకు సాగుతోంది. ఈ మూడు నూతన పార్లర్ల ప్రారంభంతో కరీంనగర్ ప్రజలకు తాజా,నాణ్యమైన పాల ఉత్పత్తులు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. భవిష్యత్తులో మరిన్ని విస్తరణలు చేపట్టి,సేవల పరిధిని విస్తరించాలనే సంకల్పాన్ని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. వినియోగదారుల నమ్మకానికి,నాణ్యతకు మారుపేరుగా నాగార్జున డెయిరీ పాలు, పాలఉత్పత్తులు,రైస్ నిలుస్తున్నాయని,అందరికీ అందుబాటులో ఉండే విధంగా పార్లలను ప్రారంభిస్తున్నట్లు నాగార్జున డెయిరీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు తెలిపారు. నాగార్జున డెయిరీ కరీంనగర్ ఏరియా మార్కెటింగ్ ప్రతినిధులు అనిల్, శేఖర్,వంశీ జగన్ పాల్గొన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్‌లో విషాదం



ఖానాపురం హవేలి: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు మహ్మద్ జావిద్(56) బుధవారం సూర్యాపేట జిల్లాలో జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందారు. పదేళ్లుగా ఖమ్మం కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక ఉద్యమాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 20 ఏళ్లుగా పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆయనది నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం. మొదట కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. జిల్లాలో మొదటి నుంచి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రధాన అనుచరుడిగా ఉంటున్నారు. పార్టీ పిలుపు మేరకు ఖమ్మంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయనపై కేసులు సైతం నమోదు అయ్యాయి. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతిపక్ష పాత్ర పోషించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నారు. హైదరాబాద్ వెళ్తూ మృత్యువాతపడ్డారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పార్టీ క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోయిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని నష్టమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జావిద్ మృతి పార్టీకి, ఖమ్మం నగరానికి తీరనిలోటని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. మరణవార్త తెలియగానే సూర్యాపేట పోలీసులకు ఫోన్ చేసి వివరాలను తెలుసుకున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో జావిద్ అందించిన సేవలు మరువలేనివని జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సానుభూతి తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**